క్లుప్తంగా

విద్యార్థినికి ట్యాబ్ బహూకరణ


ట్యాబ్ అందిస్తున్న దృశ్యం

పాలకోడేరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకోడేరులో 2021–22 విద్యా సంవత్సరంలో ప్రథమ స్థానం సాధించిన తోట బ్రహ్మణి నాగ దుర్గ కు బైర్రాజు సంస్థ ఆధ్వర్యంలో ట్యాబ్ పంపిణీ చేశారు. బైర్రాజు సత్యనారాయణ రాజు, అప్పలనరసమ్మ జ్ఞాపకార్థం ట్యాబ్ సంస్థ కొ ఆర్డినేటర్ తంగెళ్ళ పద్మారావు, గ్రామ వికాస సమితి కన్వీనర్ గాదిరాజు సత్య నారాయణ రాజు (చిట్టి బాబు) చేతుల మీదుగా ట్యాబ్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మహేష్ బాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫిబ్రవరి 15 నుంచి సువార్త సభలు

ఉండి: స్థానిక పెనుమాయేలు ప్రేయర్ మినిస్ట్రీస్ 18వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఫిబ్రవరి 15 నుంచి 17 వరకూ ఏసుక్రీస్తు సువార్త సభలు ఉండి బస్టాండ్ ఎదురుగా పెన్నాడ శ్రీను స్థలంలో నిర్వహిస్తున్నట్లు పాస్టర్ ఈదా విజయప్రసాద్,సిస్టర్ దాయం సునీత మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సభలకు ముఖ్య ప్రసంగికులుగా బ్రదర్ అనిల్‌కుమార్(హైదరాబాద్), పాస్టర్ ఎం.జ్యోతిరాజు (ఏలూరు), ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్రాధ్యక్షుడు బ్రదర్ జాన్సన్ మేడిద హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలకు అధిక సంఖ్యలో విశ్వాసులు తరలిరావాలని పాస్టర్ విజయప్రసాద్ కోరారు.

పాఠశాల పరిశీలన

పాలకోడేరు: పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పీఎంఎస్‌హెచ్ఆర్ఐ రాష్ట్ర పరిశీలకురాలు ఆర్.ఎస్ గంగాభవాని తెలిపారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంఎస్‌హెచ్ఆర్ఐ) పాఠశాలల ఎంపికలో భాగంగా పాలకోడేరు మండలం మోగల్లు హైస్కూల్‌ను మంగళవారం ఆమె సందర్శించారు. పాఠశాలలోని వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక వనరుల ద్వారా పాఠశాలను మరింతగా అభివృద్ధి చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎంఓ ఎం.ఎస్ శ్రీమన్నారాయణ, ఏఎస్ఓ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ తనిఖీలు

వీరవాసరం: వీరవాసరం గ్రామం, మండలంలో సివిల్ సప్లైస్ అధికారులు, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారని తహసీల్దార్ ఎం.సుందర్రాజు తెలిపారు. తనిఖీల్లో షాప్ నెం.32, నెం.26ల్లో బియ్యం నిల్వలు 1895 కిలోలు అధికంగా ఉన్నట్టు గుర్తించి 6ఎ కేసు నమోదు చేశారని పేర్కొన్నారు.

మంచినీటి చెరువుల్లో చేపల పట్టుబడికి వేలం

ఆకివీడు: స్థానిక నగర పంచాయతీ పరిధిలోని ఆనాల చెరువు, గాలిబ్ చెరువుల్లో యథావిధిగా చేపలు పట్టుకునేందుకు మంగళవారం వేలం పాట నిర్వహించారు. కమిషనర్ తిరుమలరావు సమక్షంలో వేలం పాట జరగ్గా పెరుమాళ్ల లోకేష్ రూ. 19 వేలకు పాటను దక్కించుకున్నట్లు కమిషనర్ చెప్పారు. చెరువులోని నీటిని బయటకు తోడకుండా, నీటి మట్టం తగ్గించకుండా చేపల్ని పట్టుకోవాలని కమిషనర్ సూచించారు. వేలం పాటలో నగర పంచాయతీ మేనేజర్ వెంకటేశ్వరరావు, నీటి విభాగం ఏఈ కె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మావుళ్లమ్మవారి సేవలో బాపిరాజు దంపతులు


మాజీ ఎంపీ బాపిరాజు కుటుంబానికి వేదాశీర్వచనం పలుకుతున్న అర్చకుడు

భీమవరం (ప్రకాశం చౌక్): స్థానిక మావుళ్లమ్మ అమ్మవారిని మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు దంపతులు, ఏపీసీ సభ్యులు వైవీ శాస్త్రి, డాక్టర్ గోపాలరాజులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమాములో ఆలయ ధర్మకర్త రామాయణం సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి పనుల ప్రారంభం

పెనుగొండ: గడపగడపకు మన ప్రభుత్వంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఇచ్చిన హామీ మేరకు కొడమంచిలిలో ఇంటింటికీ కుళాయి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆచట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం తెలిపారు. మంగళవారం కుళాయి కనెక్షను నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కొడమంచిలి అభివృద్ధికి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కుసుమే నారాయణ మూర్తి, వై.రాజేష్ పాల్గొన్నారు.

నేడు జగనన్న తోడు వడ్డీ చెల్లింపు

- చిరు వ్యాపారులకు రూ.12 లక్షలు లబ్ధి
- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


భీమవరంలో డీఆర్‌డీఏ పీడీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు ఇప్పించడంతోపాటు వడ్డీలను ప్రభుత్వం చెల్లిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. చిరువ్యాపారుల బ్యాంకు రుణాల వడ్డీ చెల్లింపునకు సంబంధించి మంగళవారం భీమవరం క్యాంపు కార్యాలయంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ విలేకర్లతో మాట్లాడారు. జగనన్న తోడులో భాగంగా ఈనెల 11న సీఎం జగన్ చిరువ్యాపారుల ఖాతాల్లో వడ్డీ సొమ్ము జమ చేయనున్నారని, భీమవరం నియోజవర్గంలో ఐదు వేల మంది బ్యాంకు ఖాతాల్లో బ్యాంకు రుణాల వడ్డీని జమ చేయడం ద్వారా వారికి రూ.12 లక్షలు లబ్ది చేకూరుతుందని అన్నారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. గతంలో వడ్డీవ్యాపారులకే సంపాదించిన మొత్తంలో అధికశాతం వడ్డీలు చెల్లించాల్సి వచ్చేదని, నేడు వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చిరువ్యాపారులు వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహారాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, నామన మహేష్, కోమటి రాంబాబు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి


కాళ్లకూరు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సురేష్ అభినందిస్తున్న నాయకులు

కాళ్ల: సహకార సంఘాల బలోపేతానికి త్రిసభ్య కమిటీలు కృషి చేస్తామని కాళ్లకూరు త్రిసభ్య కమిటీ చైర్మన్ మాదు సురేష్ అన్నారు. మండలంలోని కాళ్లకూరు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాళ్లకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మాదు సురేష్ నూతన త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ సీఈఓ ఈబ్బు శ్రీనివాస్ సురేష్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజుకు వైఎస్సార్‌సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ రైతులు అందుబాటులో ఉండి సహకార సంఘాల ద్వారా రైతులకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేగేశ్న విజయ రామరాజు, గంట ఆనంద్ రావు, వీర వెంకట సత్యనారాయణ, వేగేశ్న రవితేజ, నంబూరి సత్యనారాయణ రాజు, జంగం పెద్దిరాజు, దావులూరి సామేలు, తానాంకి వెంకట్రావు, ఆరేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు


కొవ్వాడ అన్నవరంలో కోడి పందేలు, జూదాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం


కాళ్లలో మాట్లాడుతున్న ఎస్సై మల్లికార్జునరెడ్డి

భీమవరం అర్బన్: సంక్రాంతి ముసుగులో కోడి పందేలు, గుండాట, పేకాట, కోశాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వై.రవికుమార్ హెచ్చరించారు. భీమవరం మండలం కొవ్వాడ అన్నవరం గ్రామంలో మంగళవారం కోడి పందేలు, జూదాలు వల్ల కలిగే అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ వై.రవికుమార్ మాట్లాడుతూ సంక్రాంతి వేళ సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, మ్యూజికల్ చైర్స్, హాకీ వంటి క్రీడలతో ఆనందంగా గడపాలన్నారు. కోడి పందేలు, గుండాట, కోశాట, పేకాట తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జోలికి వెళ్లి కఠినమైన చట్టాల్లో ఇరుక్కుని జీవితాలను చేజేతులా నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో గ్రంధి పవన్ కుమార్, తదితరులు ఉన్నారు.

లోసరిలో..

మండలంలోని లోసరి గ్రామంలో గతంలో కోడి పందేలు నిర్వహించిన బరిని ట్రాక్టర్‌తో చదును చేసేందుకు ప్రయత్నం చేయడంతో రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. వీరిలో వీఆర్‌ఓ సంధి కుమార్ రాజు, కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

కాళ్లలో..

కాళ్ల: సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందేలు, పేకాట వంటి జూదక్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని కాళ్ల ఎస్సై ఆర్.మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏలూరుపాడు, కాళ్ల, జువ్వలపాలెం, పెదఅమీరం, సీసలి,తదితర గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేశారు. కోడి పందేలు, పేకాట, అక్రమ మద్యం అమ్మకాలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉండిలో..

ఉండి: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కోడిపందాలు,జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆకివీడు సర్కిల్ సీఐ గీతాకృష్ణ అన్నారు. మంగళవారం ఉండి మండలం వాండ్రం గ్రామంలో ఎస్సైకె.గంగాధరరావు ఆధ్వర్యంలో కోడిపందేల బరి వద్ద కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు అంటూ ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేశారు. పండుగ పేరుతో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫీల్డ్ అసిస్టెంట్స్ జీతాలు పెంచాలి

సాక్షి, భీమవరం: గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు రూ.20 వేలు వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వరంధామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం భీమవరంలో జిల్లా కార్యదర్శి భవాని అధ్యక్షత నిర్వహించిన యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాల్లో సైతం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి డీఎస్‌వీడీ ప్రసాద్ మాట్లాడారు.

18 నుంచి సీఐటీయూ మహాసభలు

సాక్షి, భీమవరం: బెంగుళూరులో ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించే సీఐటీయూ అఖిలభారత 17వ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అన్నారు. సభల విజయవంతానికి మంగళవారం పట్టణ అధ్యక్షుడు జి.శిరీష్ కుమార్ సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. భీమవరంలో రాష్ట్ర మహాసభలు ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహించామని, అఖిల భారత మహాసభలనూ విజయవంతం చేయలని వాసుదేవరావు కోరారు. కార్యక్రమంలో ఎం.ఆంజనేయులు, అప్పారావు, కిరణ్, భాస్కరరావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల వినతి

ఉండి: అంగన్‌వాడీ ఆర్కర్లు,ఆయాలకు కనీస వేతనాన్ని కల్పించాలని మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ వీఎస్ స్వామికి వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కనీస వేతనాలు పెంచాలంటూ ధర్నా చేశారు. గర్భిణులు, చిన్నారులకు పెట్టే పౌష్టికాహార మెనూ ఛార్జీలను పెంచాలని కోరాఉ. కార్యక్రమంలో డి.సత్యవేణి, సీహెచ్ చైతన్య, ధనికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌లో విద్యార్థుల సత్తా


విజేతను అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భీమవరం బి.సీతా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ డీవీ సుబ్బారావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీ నుంచి మూడు రోజులపాటు ఏలూరులోని సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో బాలుర విభాగంలో వాలీబాల్, బాల్ బాడ్మింటన్, చెస్, డిస్కస్ పోటీల్లో ద్వితీయ, హైజంప్‌లో తృతీయ స్థానంలో నిలిచారని వివరించారు. బాలికల విభాగం రిలే పరుగులో ప్రథమ, వాలీబాల్, టేబుల్‌టెన్నీస్ సింగిల్స్, డబుల్స్, 200 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో ద్వితీయ, అలాగే 100, 400 మీటర్ల పరుగు, టిరిపుల్ జంప్, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానాలు సాధించారని చెప్పారు. విజేతలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి నిర్వహించే రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో పాల్గొంటారని తెలిపారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, ఫిజికల్ డైరెక్టర్ జీబీఎస్ కుమార్‌రాజు తదితరులు అభినందించారు.

స్పందన అర్జీలపై విచారణ


కాళ్లకూరు గ్రామంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ దాసిరాజు

కాళ్ల: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం భీమవరం డివిజన్ ఆర్డీఓ దాసి రాజు పర్యటించారు. కాళ్లకూరు గ్రామంలో తమకు ఇళ్ల స్థలాలు కావాలని కొంతమంది మహిళలు జిల్లా కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే పెదఅమిరంలో తమ భూమిని 22/ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీసలి, బొండాడ గ్రామాల్లో కన్వెర్షన్ భూములను పరిశీలించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ టీఏ కృష్ణారావు, ఆర్ఐ రాఘవరాజు ఉన్నారు.

క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న రూరల్ సీఐ నాగప్రసాద్

వీరవాసరం: యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని భీమవరం రూరల్ సీఐ సీహెచ్ నాగప్రసాద్ అన్నారు. మండల కేంద్రం వీరవాసరంలో మద్దాల రామకృష్ణమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక పాలిటెక్నికల్ కళాశాల గ్రౌండ్‌లో మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంక్రాంతి సమయంలో కోడిపందాలు, జూదం ఆడకుండా సంప్రదాయ క్రీడల పట్ల మొగ్గు చూపాలని యువతకు సూచించారు. వీరవాసరం ఎస్సై పి.రమేష్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ.25 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేయనున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఎమ్మార్కె గ్రౌండ్ పూర్వపు క్రీడాకారులు రూ.40 వేలు, తోలేటి బాలాజీ రూ.12,500, నార్ని శివ రూ.12,500, మద్దాల బాబి రూ.10 వేలు, ఆకాశపు శ్రీను రూ.10 వేలు ఆర్థిక సహకారం అందజేశారని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ఫోన్ నెంబర్లు 99482 1117, 96529 91888, 9912555,675లో టీం పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో ప్రతి ఒక్కరికీ గుర్తింపు


క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజుతో మేడిద జాన్సన్

ఆకివీడు: వైఎస్సార్ సీపీలో కష్టపడి పని చేసే ప్రతీ నాయకుడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంచి గుర్తింపునిచ్చి, పదవిని కేటాయిస్తున్నారని క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు చెప్పారు. ఇటీవల వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన మేడిది జాన్సన్ మంగళవారం మర్యాదపూర్వకంగా సర్రాజును కలిశారు. ఈ సందర్భంగా సర్రాజు మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు సముచిత పదవుల్ని కేటాయిస్తున్నారన్నారు. జాన్సన్ వెంట వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రభు ఉన్నారు.

మేడిది జాన్సన్‌కు శుభాకాంక్షలు

భీమవరం (ప్రకాశంచౌక్)/కాళ్ల/ఉండి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మేడిది జాన్సన్‌కు బొండాడ చిన్న పేట వైఎస్సార్ సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం భీమవరంలోని ఆయన నివాసం వద్ద ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. వీరి తోపాటు కోపల్లె గ్రామానికి చెందిన పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చెరుకువాడ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు తాడేపల్లిరాజు ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు భీమవరంలోని జాన్సన్ ఇంటికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాన్సన్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడె యుగంధర్, పంచారామ క్షేత్రం చైర్మన్ కోడె విజయలక్ష్మి మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పిల్లి ముసలయ్య ఉన్నారు.

అలరించిన సంగీత కచేరి


కచేరి చేస్తున్న వివేక్ సదాశివమ్

భీమవరం (ప్రకాశం చౌక్): త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. చెన్నైకి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు వివేక్ సదాశివమ్ గాత్రం అందరిని అలరించింది. మూడు గంటలపాటు సాగిన ఈ కచేరి శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. తొలుత జిల్లా ఇన్‌చార్జి డీఆర్‌ఓ దాసిరాజు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ భీమవరం మ్యూజిక్ అకాడమీ 14 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగి ఉండడం, స్థానిక కళాకారులను సత్కరించడం విశేషమని నిర్వాహకులను అభినందించారు. కళాకారులను, విద్వాంసులను ఆర్డిఓ దాసిరాజు సత్కరించారు. సహ వాయిద్యులుగా వయోలిన్ పి.నందకుమార్, మృదంగం పి.జయ భాస్కర్, ఘటం ఎం.చంద్రకాంత్‌లు సహకరించారు. తొలుత స్థానిక కళాకారులు భరతనాట్యం నాగస్వర కచేరీలు అందరినీ ఆకట్టుకుంది. యర్రా నారాయణస్వామి, కార్యదర్శి కారుమూరి ఆదిత్య, ఉపాధ్యక్షుడు గన్నాబత్తుల శ్రీనివాస్, డాక్టర్ గంధం విశ్వేశ్వరరావు, వబిలి శెట్టి కనకరాజు, నరహరిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ క్రికెట్ పోటీలకు 20 జట్లు

ఆకివీడు: క్రికెట్ పోటీలతో యువతలో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి రాంబాబు, సంక్రాంతి క్రీడా పోటీల నిర్వాహక కమిటీ కన్వీనర్ జోకల రవి తేజ చెప్పారు. మండలంలోని దుంపగడప గ్రామంలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రెండవ రోజు మంగళవారం జరిగిన క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ క్రికెట్ క్రీడలో యువత రాణించాలన్న ఆశయంతో ప్రతీ ఏటా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉండి, భీమవరం, కై కలూరు నియోజకవర్గాల స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లుచెప్పారు. నాలుగు రోజుల పాటు జరిగే పోటీల్లో 20 టీములు పాల్గొంటున్నాయని చెప్పారు. రెండో రోజు పోటీల్లో మాదివాడ-ఆక్వా బీ టీమ్, సాయి సాలిపేట-ఆలపాడు, గురవాయిపాలెం-అఖిల్ టీములు తలపడగా, ఆట మంచి రసవత్తరంగా సాగింది. క్రీడాభిమానులు కేరింతలతో క్రీడాకారులు మరింత ఉత్సాహంగా బ్యాటింగ్, ఫీల్డింగ్ చేశారు. డీవైఎఫ్ఐ కార్యకర్తలు సబ్బాని కార్తీక్, నొకట్ల చైతన్య, పెద్దిరెడ్డి సతీష్, పరసా భాను పోటీల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు


ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భోగి మంట వేసిన విద్యార్థులు

సాక్షి, భీమవరం: స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణతో హాజరై విద్యార్థులు కామర్స్ కార్నివాల్ పేరుతో స్వయంగా పిండి వంటలు తయారు చేసి అబ్బురపర్చారు. భోగి మంట వేసి జానపద, మోడ్రన్ డాన్స్‌లతో అలరించారు. సంక్రాంతి సంబరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన తదితరులు పర్యవేక్షించారు.

క్షయ వ్యాధిగ్రస్తులు మందులు వాడాలి


నమూనాలు సేకరణ పరిశీలిస్తున్న భానునాయక్

పాలకొల్లు అర్బన్: మందులు సక్రమంగా వాడి, పౌష్టికాహారం తీసుకుంటే క్షయ వ్యాధి త్వరగా నివారించవచ్చని జిల్లా క్షయ నివారణాధికారి డా.భానునాయక్ అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాపవరం, వాలమర్రు గ్రామాల్లో మంగళవారం ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధికి సంబంధించి అనుమానితుల నుంచి కఫం సేకరించి పరీక్షలకు పంపించారు. ఈ సందర్భంగా డా. భాను నాయక్ మాట్లాడుతూ రెండు వారాలకు సంబంధించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, సన్నబడడం తదితర లక్షణాలు ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కఫం పరీక్ష చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా దగ్గు, తుంపరులు, గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి సోకుతుందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గినా, తుమ్మినా ఆరోగ్యవంతులు దూరంగా ఉండాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డా.విఘ్నేష్, రంగరాయ మెడికల్ కళాశాల (కాకినాడ) అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.నీహారిక, మెడికల్ ఆఫీసర్ డా. అడ్డాల ప్రతాప్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ ఉదయ్‌చందర్, ఎస్‌టీఎస్ సత్తిబాబు, జిల్లా కోఆర్డినేటర్ విద్యాప్రసాద్, ఫార్మాసిస్ట్ పీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.